# ★ ఒక కథకుని అవస్థ

★ వకదారు సాత్యకిరావు ★

ఎక్కడో ప్రపంచపు టంచులమీద విఖ్యాత పురుషుడు విగత జీవుడయ్యాడని మా స్కూలు మూతపెట్టబడిం దారోజున. కథ రాసి చాలారోజు లయింది. కొత్తపంథాలో వస్తువుకి ప్రత్యేకత పూసి "ఆనందవాణి" కి కథరాయాలనే పట్టుదలతో కూర్చున్నాను. అంచులూగిపోయిచినుగుల్తో వున్న ఒక చాప, భుజాలు తెగిపోతూవున్న ఆ ఫారం; ఎవర్‌లేస్టు పౌంటిన్ పెన్ను తెల్లకాగితాల పుస్తకం ఆవాతావరణం, కలం పట్టుకొని తాటాకింటి వెదురు బొంగులు చూస్తూ కూర్చున్నాను.

ఇంటి తాటాకు చివికిపోయినట్లుంది. పైకప్పంతా ఎలుకల పేలిబడిలోవుంది, సర్కసు ఫీట్లు చేస్తున్న ఆ ఎలుకలను చూస్తూ కథరాయటం మర్చిపోయాను. గబగబా పుస్తకంతీసి రెండు పంక్తులు గొలికాను." "కూటికొస్తుందా కూర కొస్తుందా కథ ఆపముందు భోంచేసివెళ్ళంది?" అని వంటింటిలోనుంచి పిలుపువచ్చింది. "ఇదిగో వస్తున్నా!!" అంటూనే పావుగంట ఆలశ్యంచేసాను ముందు. అన్నం తింటేనేగాని కథ సాగేటట్లు కనబడలేదు.

అన్నంతిని వచ్చి మళ్లీ ప్రారంభించాను, పట్టు దలకొద్దీ కథ చివరంటా సాగిపోతావుంది. కథ ఆరాత్రి కెలాగయినా పూర్తిచేయాలనే పట్టుదలతో ప్రపంచం అంతా నిదురపోయినా నేను మాత్రం కలంపట్టుకుని ఆ హరికేన్ లైటు ముందు ఆ విధంగానే కూర్చున్నాను లైటులో కిర్సనాయిలులేదు, బుడ్డివెలిగించుకొండని గదిలోనుంచి పిలుపువచ్చింది, హరికేను లైటు ఆర్పివేసి పొయిదగ్గర కూర్చున్నట్లుగా ఆ దీపం బుడ్డి దగ్గర కూర్చున్నాను. కథ అయిపోవచ్చింది. యీదరగాలిసాగింది. పుండుండిగాలి గప్పున దీపాన్ని ఆర్పివేసింది.

అగ్గి పెట్టికోసం గది అంతాగాలించి విసుక్కుంటూ దీపం వెలిగించాను. మొత్తానికి ఆ రాత్రి కథ పూర్తిచేసాను.

తెల్లవారింది కథ పోస్టుచేయాలి. పెట్టి,పర్సు, డైరీ ఏది వెదికినా ఒక్క అర్ధణాబిళ్ళయినా దొరకలేదు, ఎంతో ఉత్సాహంతో వ్రాసినకథ ఇంతేనా? దాంతో నా మెదళ్లో ఎవోన్నిభావాలు గిర్రున తిరిగియాయి. కథ నెలా పోస్టుచేయడం?

కథ. పంపడానికి అశక్తత. దుఃఖం పత్రికలమీదకోసం ఒక్కసారిగా నాలో ఆవేశించాయి పోస్టేజీకి మర్యాదగా యాచన జరిగింది. చచ్చిపోయిన ప్రాణం లేచివచ్చినట్టయింది నాకా బేడా చూస్తే. ఆ బేడా కాసును జేబులో వేసుకుని గడచినదంతా తలచుకుంటూ- చాలా బాధపడే వ్యాసకర్త లింకెందరున్నారు. అనుకుంటూ మెల్లగా పోస్టాపీసుకు జేరుకున్నాను.

